RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 273 పేజీలు : 8 వెల: రూ : 2 బుధవారం, 21 - ఫిబ్రవరి 2024

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



హైదరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ : హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షణ భాగం (చౌటుప్పల్–అమన్‌గల్–షాద్‌నగర్–సంగారెడ్డి– 182 కి.మీ) జాతీయ రహదారి ప్రకటనకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన తర్వాత ఆర్‌ఆర్‌ఆర్ దక్షణ భాగాన్నిజాతీయ రహదారిగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు కోరాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు. ఆర్‌ఆర్‌ఆర్ అంశంతో పాటు తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణకు అనుమతి , పలు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులుగా విస్తరించాల్సిన రాష్ట్ర రహదారుల జాబితాను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి అందజేశారు. ఆయా రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అధికారిక నివాసంలో మంగళవారం మధ్యాహ్నం కలిశారు. సుమారు గంటన్నరపాటు కొనసాగిన భేటీలో రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, జాతీయ రహదారుల పనులకు సంబంధించిన వివిధ సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.తొలుత రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నార్తరన్ పార్ట్ చౌటుప్పల్–భువనగిరి–తుఫ్రాన్–సంగారెడ్డి–కంది పరిధిలో యూటిలిటీస్ (కరెంటు స్తంభాలు, భవనాల తదితరాలు) తొలగింపునకు సంబంధించి వ్యయం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనపై చర్చసాగింది. యూటిలిటిస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పది నెలల క్రితం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తెలపకపోవడంతో ఈ విషయంలో ప్రతిష్టంబన నెలకొంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరించేందుకు సమ్మతిస్తూ ఎన్‌హెచ్‌ఏఐకు లేఖ పంపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీ వద్ద ప్రస్తావించగా ఆయన ఈ అంశంపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆరా తీశారు.యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలిక పెట్టినదెవరంటూ అధికారులపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరిస్తే భవిష్యత్‌లో టోల్ ఆదాయంలో సగం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సంబంధించి భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా, హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ ఐఎఫ్ (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధుల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.

## మరో 20, 30 ఏళ్లు జగన్ సీఎంగా ఉండాలి..

### ఎమ్మెల్యే ఆర్కే సంచలన వ్యాఖ్యలు



వాస్తవ తెలంగాణ న్యూస్ ,ఆంధ్రప్రదేశ్ : మంగళగిరిలో వైసీపీ ఎవర్ని బరిలో నిలిపినా సహకరిస్తా.. మళ్లీ వైసీపీ విజయానికి కృషి చేస్తా.. 2024ఎన్నికల్లో బీసీ వ్యక్తి చేతిలో టీడీపీ ఓటమి ఖాయం.. అంటూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం.. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైసీపీ గూటికి చేరారు. మధ్యాహ్నం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ వైసీపీ కండువా కప్పి ఆర్కేను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగళగిరి రాజకీయాలు.. పలు విషయాలపై చర్చించారు. అనంతరం.. ఆళ్ల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో నడుస్తున్న వ్యక్తి జగన్ అంటూ ఆర్కే ప్రశంసలు కురిపించారు. మరో 20, 30ఏళ్లు జగన్ సీఎంగా ఉండాలంటూ ఆర్కే ఆకాక్షించారు. జగన్ ఉంటే పేదవాళ్ల జీవితాలు అద్భుతంగా మారతాయన్నారు. వై నాట్ 175, క్లీన్‌స్వీప్ 25 సుసాధ్యం కావాలంటూ ఆశాభావం వ్యక్తంచేశారు. అనుకోకుండా 2నెలలు పార్టీకి దూరంగా ఉండాల్సి వచ్చిందని.. రాష్ట్రంలో పేదలకు మంచి జరగకూడదన్నదే విపక్షాల పట్టు అంటూ విమర్శలు కురిపించారు. విపక్షాల ప్రయత్నాలు ఫలించకూడదనే వైసీపీలోకి వచ్చానంటూ ఆర్కే వివరించారు.కాగా.. పార్టీలో చేరిన అనంతరం ఆర్కేకు మంగళగిరిలో పార్టీ గెలుపు బాధ్యతను అప్పగించారు జగన్. అలాగే పొన్నూరులోనూ అభ్యర్థి ఎంపిక, గెలుపు బాధ్యత ఆర్కేకే ఇచ్చారు..! గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఆర్కే కీలక పాత్ర పోషించాలని కోరారు. ఆర్కే చేరికతో మంగళగిరిలో వైసీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.అసలేం జరిగిందంటే.గత డిసెంబర్‌లో వ్యక్తిగత కారణాలతో వైసీపీ , మంగళగిరి ఎమ్మెల్యే పదవికి ఆళ్ల రాజీనామా చేశారు. ఆ సమయంలో ఆయన రాజీనామాపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈలోపు ఆర్కే షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నెల వ్యవధితోనే తిరిగి సొంత గూటికి చేరాలని నిర్ణయించుకున్నారు.ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌కు చేరుకున్న ఆర్కే.. సీఎం జగన్‌ను కలిసి పార్టీలో చేరారు. సామాజిక సమీకరణాల్లో భాగంగా.. మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా గంజి చిరంజీవిని వైఎస్సార్‌సీపీ అధిష్టానం నియమించింది.

## నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపి ప్రతి ఒక్క పేదవారిని లక్షాధికారులను చేయడమే తమ ఎజెండా..

### మీడియా సమావేశంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ వ్యవస్థాపకులు కటికల శివ భాగ్యరావు వెల్లడి

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బాపట్ల పటేల్ నగర్ లో ఉన్న ఆల్ తెలుగు ప్రజా పార్టీ కార్యాలయం లో మంగళవారం పార్టీ అధినేత కటికల శివభాగ్యారావు ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటికల శివభాగ్యారావు మాట్లాడుతూ.... రైతులు, చేతి వృత్తుల వారు తయారు చేసిన ప్రొడక్ట్ లను ప్రభుత్వమే కొనుగోలు చేసే లాగ చూస్తామని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ట్రెయినింగ్ తీసుకునే వారికి పూర్తిగా శిక్షణ ఇవ్వాలని , వారికి పూర్తి నైపుణ్యం కలవారిగా తీర్చి దిద్దుతామని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టు వ్యవస్థను క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. ప్రభుత్వమే ఎలక్ట్రిసియన్ , ఫిట్టర్,వెల్డర్ అలాంటి వారికి శిక్షణ ఇచ్చి వారికి కాంట్రాక్టులు ఇచ్చేలా చూస్తామని అన్నారు. ఎందుకంటే డబ్బు ఉన్న వాళ్లకు కాంట్రాక్ట్ లు వస్తున్నాయని, అలా కాకుండా చిన్న వాళ్లకు కూడా కాంట్రాక్టు లు అందేలా చూస్తామని అన్నారు.డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరికి కాంట్రాక్టు చేసుకునేలా అవకాశం కల్పిస్తామని అన్నారు. అంతే కాకుండా ఎవరైనా విదేశాలకు వెళ్లాలని అనుకుంటే వారి కోసం ప్రభుత్వమే పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులు అయ్యేలా చేసి విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకునేలా చేస్తామని, విదేశాలలో ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు మంచివా కాదా అని పరిశీలించి పంపడం చేస్తామని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉండకూడదని, నిరుద్యోగ యువత కోసం పని చేసే విధంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుద్యోగుల కోసం ప్రత్యేక వసతి కల్పించి ,వారు దీనిలో నిష్ణాతులో వాటిలో తర్ఫీదు ఇచ్చి ప్రభుత్వమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామని అన్నారు.జాబ్ క్యాలెండర్ అవసరం లేదని, పని చేసే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కొంత మంది ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నారని, ఆ ఉద్యోగాలు ఏమైపోతున్నాయని అన్నారు. బాపట్ల జిల్లాలో మా స్నేహా క్లబ్ ద్వారా ఎన్నో సేవలు గత ఇరవై సంవత్సరాలుగా అందిస్తున్నామని,రానున్న కాలంలో కూడా డిఎస్సీ, సచివాల ఉద్యోగాలకు,ఇతర ఉద్యోగాలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఒక్కసారి మా ఆల్ తెలుగు ప్రజా పార్టీకి అవకాశం కల్పిస్తే బిసి ని ముఖ్యమంత్రిని చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగము అనే పదం లేకుండా చేస్తామని అన్నారు. ఈ సమావేశం లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు జంగా నాగేశ్వ-రరావు మరియు పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కటికల మోషే పాల్గొన్నారు.



## కాలనీ సమస్యల పైన పర్యటించిన డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు





రామంతపూర్, ఫిబ్రవరి ( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ డివిజన్. న్యూ గోకలే నగర్ కాలనీ మహంకాళి టెంపుల్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు త్రాగే నీటి సమస్య, రోడ్డు సమస్య లను కాలనీ వాసులు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ను కలిసి వివరించారు. వెంటనే వెంకట్రావు వాటర్ వర్క్స్ విభాగం సూపర్వైజర్ కిషన్ తో కలిసి కాలనీలో పర్యటించి ఎక్కడైతే వాటర్ సరిగా రావడం లేదో ప్రాంతం వారికి మంచినీరు సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. తగు చర్యలు తొందరగానే తీసుకుంటామని జలమండలి అధికారులు తెలిపారు. మహంకాళి అమ్మవారి టెంపుల్ ఎదురుగా ఉన్న రోడ్డు సమస్య కూడా తొందరగానే వేయిస్తామని వెంకట్రావు గారు కాలనీ పెద్దలకు హామీ ఇచ్చారు.సమస్యలు తెలిపిన వెంటనే స్పందించి వచ్చి సమస్యలను పరిశీలించిన వెంకట్రావు కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు వి సంజీవరెడ్డి, పి విజయ్ కుమార్, జగన్నాథం, దయానంద్ శర్మ వారితోపాటు బిజెపి నాయకులు రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకురి కుమారస్వామి, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, అల్లాడి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు



ఉప్పల్, ఫిబ్రవరి 20 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా నియామకులైన ఆంజనేయులు ను ఉప్పల్ సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, పాశికంటి నాగరాజు, ఆకిటి ఆగం రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

# ఆత్మ త్యాగం చేసిన ఎన్ సి సి ప్రాంతంలోని సిరిపురం యాదయ్య విగ్రహాన్ని నెలకొల్పాలి



-గ్రేటర్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సేన ప్రధాన కార్యదర్శి గుర్రం రఘు డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (వాస్తవ తెలంగాణ న్యూస్ ):**తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ సి సి గేటు వద్ద నెలకొల్పాలని, ఎన్ సి సి గేటు కు సిరిపురం యాదయ్య నామకరణం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సేన ప్రధాన కార్యదర్శి గుర్రం రఘు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో అసలు బాసిన సిరిపురం యాదయ్య14వ వర్ధంతి సందర్భంగా ఎన్సిసి గేటు వద్ద ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో గుర్రం రఘు పాల్గొన్నారు. సిరిపురం యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా గుర్రం రఘు మాట్లాడుతూ ఆత్మత్యాగం చేసిన ప్రదేశంలోనే సిరిపురం యాదయ్య విగ్రహాన్ని నెలకొల్పాలని అలాగే ఓ యు ఎన్ సి సి గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టాలని యాదయ్య చేసిన త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందని గుర్తు చేశారు.

# బండ బావి గ్రౌండ్ లో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

## -కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్

మౌలాలి, ఫిబ్రవరి 20 ( వాస్తవ తెలంగాణ ):జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో స్పోర్ట్స్ కి సంబందించిన అంశాలపై చర్చ జరగగా ఓల్డ్ మీర్పేట్ కు చెందిన బండబావి గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో గౌరవ మేయర్ గద్వాల విజయలక్ష్మి ద్వారా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అధికారులను కోరారు.



# ఉప్పల్ సమస్యల పట్ల పరిష్కారం చూపాలన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## -సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే



**ఉప్పల్, ఫిబ్రవరి 20 ( వాస్తవ తెలంగాణ ):** గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంగళవారం జరిగిన కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని ఉప్పల్, నాచారం, రామంతపూర్, హబ్సిగూడ, కాప్రా, చెర్లపల్లి తదితర ప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువులలో పెరిగిన గుర్రపు డెక్క తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని 10 డివిజన్ లలో డ్రైనేజ్ సమస్యలు,రోడ్లు,విధి దీపాల సమస్యలను తీర్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో స్మశానవాటికలు అభివృద్ధికి గ్రేటర్ నిధులు కేటాయించిన అభివృద్ధి పనులు కొనసాగడం లేదని నిలిచిపోయిన పనులను వెంటనే కొనసాగించాలని సూచించారు. వీధి కుక్కల నుంచి ప్రజలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని, బోర్ వెల్స్ మరమ్మత్తులు చేపట్టాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఉప్పల్ , కాప్రా సర్కిళ్ల పరిధిలో పార్కింగ్ కు ప్లేస్ లెకుండా హెటల్ అండ్ రెస్టారెంట్స్ లకు అనుమతులు ఇవ్వరాదని ఇస్తే పార్కింగ్ సమస్య ఏర్పడుతుందని వివరించారు. సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# జీహెచ్ఎంసీ ఖజానాను ఖాళీ చేశారు





-గత ప్రభుత్వ తీరుపై కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి మండిపాటు

ఉప్పల్, ఫిబ్రవరి 20 ( వాస్తవ తెలంగాణ ):జీహెచ్ఎంసీని ఆదుకోవాల్సిన గత రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీయించిందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న బల్దియాను నేడు అప్పులకుప్పగా మార్చిందన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.2014 కు పూర్వం జీహెచ్ఎంసీకి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉండేవని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి ఏటా బల్దియాకు రూ.400 కోట్లకు పైగా నిధులను ఇచ్చేదన్నారు. కానీ ఇప్పుడు జీహెచ్ఎంసీ రూ.7,155 కోట్ల అప్పుల పాలైందన్నారు. 9 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయింపులు మాత్రమే చేస్తున్నారు తప్ప నిధులు మాత్రం విడుదల చేయడం లేదన్నారు. విడుదల చేసిన కొన్ని నిధులకు పొంతన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భవనాల నుంచి రావాల్సిన ఆస్తి పన్నులను సైతం చెల్లించలేదన్నారు. దీంతో జీహెచ్ఎంసీ పరిస్థితి ఏ విధంగా తయారు అయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. 2020 -21 ఆర్థిక సంవత్సరంలో రూ.5380 కోట్ల బడ్జెట్‌కు పాలక మండలి ఆమోదించిందన్నారు. దీన్ని రివైజ్ చేసిన అధికారులు రూ. 5,500కు పెంచారని గుర్తు చేశారు. కానీ దీనిలో కేవలం రూ. 2,170 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూ.4,534 కోట్లు ప్రతిపాదించగా ఖర్చు చేసింది మాత్రం కేవలం రూ.3,350 కోట్లేనన్నారు. అదే విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6,224 కోట్లు, 2023-24లో రూ.4,534 బడ్జెట్‌ను పెట్టినట్టుగా గుర్తు చేశారు. నేడు అభివృద్ధి పనులకు కూడా అప్పుల చేయాల్సిన దుస్థితికి బల్దియాను తెచ్చారని దుయ్యబట్టారు. దుబారా ఖర్చులను తగ్గించుకోవాలని రజితాపరమేశ్వర్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత 9 ఏళ్లల్లో రూ.1,776 కోట్లు మాత్రమే ఇవ్వగా అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా కేవలం రూ. 360 కోట్లేనన్నారు. మిగతా వివిధ రూపాలలో అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. నేడు చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే పరిస్థితి లేదన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లు బల్దియా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఈ తరహా బిల్లులు సుమారు రూ.వెయ్యి కోట్లకు పైగానే ఉంటుందన్నారు. ఈ పరిస్థితి మంచిది కాదన్నారు. అన్ని రకాల అభివృద్ధి పనులు ఆగిపోయాయన్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అప్పుల భారం నుంచి బయట పడి అభివృద్ధి వైపు దృష్టి పెట్టాలని సూచించారు.

# నల్ల పోచమ్మ దేవాలయానికి బిజెపి నేత గడ్డం సాయి కిరణ్ లక్ష రూపాయల విరాళం





రామంతపూర్, ఫిబ్రవరి 20 ( వాస్తవ తెలంగాణ ):అనంతపూర్ రామ్రెడ్డి నగర్ లో నల్ల పోచమ్మ దేవాలయం లో విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బిజెపి నాయకులు సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ నల్ల పోచమ్మ దేవాలయానికి 1 లక్ష రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ దేవాలయ అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చిన మేరకు లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. బుధవారం నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్ట ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన గూడూరు మున్సిపల్ కమిషనర్

గూడూరు, వాస్తవ తెలంగాణ :తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడు తూ, ఈరోజు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలతో ఈరోజు గూడూరు పట్టణంలోని, పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేవా, టాయిలెట్లలో లైట్లు, పోలింగ్ కేంద్రాలలోకి వెలుతురు బాగా వచ్చేలా కిటికీలు ఉన్నాయా లేవా అని పరిశీలించినట్లు గూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా, అన్ని వస తులను ఏర్పాటు చేస్తున్నామని, ఈరోజు పట్టణంలోని 46 పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని గూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.గూడూరు పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో, ఎంఈఓ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను సచివాలయం సెక్రటరీలతో, మున్సిపల్ అధికారులతోసందర్శించడం జరిగింది.అలాగే వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



చేయవలసిందిగా, జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వాటిని గుర్తించి, ఆ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూస్తామనిగూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.మున్సిపల్ కమిషనర్ తో పాటు,గూడూరు మండల విద్యాశాఖ అధికారి 2,కోడూరు మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, గూడూరు మండల కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ భవన నిర్మాణం ఎన్ఆర్ఐ కి అప్పగింత

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 20: సంత్ సేవాలాల్ భవన నిర్మాణం ఎన్నారై కి అప్పగింత నిధులు మంజూరు కి మంత్రి పొంగిలేటి హామీ కూసుమంచి మండల కేంద్రం లోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఎదురుగా స్థలంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి శ్రీకారం జరిగింది. సుమారు 10 గుంటల విస్తీర్ణములో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించనున్నటువంటి పనుల బాధ్యతను మండలంలోని గోరీలపాడు తండాకు చెందిన ఎన్నారై ( అమెరికా) బానోతు కోట్య నాయక్ కు అప్పగించారు. ఈ భవనంలో సభలు ఇతర శుభకార్యాలు జరుపుకునేందుకు విశాలమైన మీటింగ్ హాలు ఉంటుంది. శ్రీ సంతు సేవాలాల్ 285 వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో భవన నిర్మాణానికి ఎన్నారై కోట్యనాయక్ తో పాటు మండల గిరిజన పెద్దలు నాయకులు నిర్ణయించారు ఈ నిర్ణయం మండల గిరిజన ప్రజల్లో హర్షధ్వనాలు వినిపించాయి. ఎన్నారై కోట్య నాయక్ శ్రీ సంతు సేవాలాల్ గిరిజన మహారాజు కమిటీల ఏర్పాటు పనులను అప్పగిస్తూ మండల గిరిజన ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసినారు. ఈ సందర్భంగా కోట్య నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు గిరిజన ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై ఉంచిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవేరుస్తానని వచ్చే సంవత్సరం వరకు నిర్మాణం పూర్తవుతుందని అందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదేవిధంగా ఆలయం వద్ద పేద గిరిజన జంటలకు జరిగే సామూహిక వివాహాలు జరుపుకోవచ్చని, తన వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తానని కోట్యా నాయక్ ప్రతిజ్ఞ చేశారు. నిధుల హామీకి మంత్రి పొంగిలేటి హామీ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని, హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలిపిన గొప్ప మహానీ-యుడని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జ్ఞాపకార్థం నిర్మించి తలపెట్టిన భవన నిర్మాణం రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతి కోసం ఎనలేనిదని ఆయన ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయుడు అని అన్నారు. మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రానున్న సంవత్సర కాలంలో భవన నిర్మాణం పూర్తి జరుగుతుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# జర్నలిస్టు పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఆత్మకురు నియోజకవర్గ జర్నలిస్టులు డిమాండ్.



ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకర్గంలోనీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా మిత్రులు ఆర్డీవో మధులతకు వినతి పత్రం మర్పించారు.రాయలసీమలోని రాప్తాడు నియోజకవర్గం "సిద్ధం"సభ లో ఆంధ్రజ్యోతి ప్రెస్ ఫోటో గ్రాఫర్ కృష్ణ జర్నలిస్ట్ పై జరిగిన దాడి అమాన వీయ చర్యగా ఆత్మకూరు నియోజకవర్గ జర్నలిస్టులు అందరూ ఖండిస్తున్నాము. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆత్మకురు నియోజకవర్గ జర్నలిస్టులు డిమాండ్ చేసారు. పార్టీలకు అతీతంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని నెలకొన్న సమస్యను అధికారులకు, ప్రజాప్రతినిదులకు తెలియపరిచి సమస్యను పరిష్కారం అయ్యేదిశగా కృషి చేస్తున్నటువంటి జర్నలిస్టులపై తరచూ జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామని అలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఇలాంటి దాడులు పునఃరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# మూసీ నది ప్రక్షాళనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్



హైదరాబాద్ , వాస్తవ తెలంగాణ న్యూస్ : మూసీ సమగ్రాభివృద్ధిపై మరోసారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మూసీ నది సమగ్రాభివృద్ధి విషయంలో వేగంగా అడుగులు వేస్తోంది. మూసీ రివర్ డెవలప్‌మెంట్‌పై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరింత దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా నానక్‌రామ్‌గూడలోని హెచ్ ఎం డీ ఏ కార్యాలయానికి వెళ్లారు. మూసీ నదీ పరివాహక అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్, లొకేషన్ స్కెచ్‌తో పాటు పలు వివరాలను సీఎం రేవంత్‌కు వివరించారు హెచ్ ఎం డీ ఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ బోర్డ్ ఎండీ ఆమ్రపాలి. మూసీ రివర్ ప్రక్షాళనకు సంబంధించి కొద్దిపాటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా.. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. అంతకన్నా ముందు మూసీని శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. జంట నగరాల్లోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇక.. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ నది ప్రక్షాళనకు సంబంధించి ఇప్పటికే అనేకసార్లు సమీక్షలు చేశారు. మూసీ నది పునరుజ్జీవనం తమ ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. దానిలో భాగంగా.. తొలి విదేశీ పర్యటనలోనే లండన్‌లో థేమ్స్ నదిని సందర్శించారు. దుబాయిలో, హైదరాబాద్‌లో మూసీ నది పునరుజ్జీవనం గురించి సమావేశాలు జరిపారు. ఆ తర్వాత.. మూసీ సుందరీకరణపై హెచ్‌ఎండీఏ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఆ దిశగా వేగంగా చర్యలు చేపట్టారు. అటు.. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో బృందాలను నియమించి హద్దులను పక్కాగా గుర్తించే పనిలో పడింది మూసీ నది అభివృద్ధి సంస్థ. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి అనుమతి కోరింది ఎంఆర్‌డీసీఎల్. మొత్తంగా.. లండన్‌లోని థేమ్స్ నదిని సందర్శించిన సీఎం రేవంత్, మూసీని కూడా అదేస్థాయిలో అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ముందుకెళ్తున్నారు.

# ఏపీయస్ఐడీసీ డైరెక్టర్ గా తలారి విఠల్ బాబు

**ఎంపీ, రూరల్ ఇన్చార్జ్ ఆదాలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డికి ధన్యవాదాలు**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ గా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు తలారి విఠల్ బాబును నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో విఠల్ బాబును ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారు. తనకు రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవి వచ్చేందుకు కృషి చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికిలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తలారి విఠల్ బాబు తెలిపారు. అదే విధంగా పూర్తి సహకారం అందించిన నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని విఠల్ బాబు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం తలారి విఠల్ బాబు జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. విఠల్ బాబు



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఐడీసీ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస-్తున్నారు

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

## రైల్వేలో 9000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల.. మార్చి 3 నుంచి దరఖాస్తులు

దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా ఉద్యోగాల భర్తీకి రైల్వే శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 9,000 టెక్నీషియన్ పోస్టులను భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటనను విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు మార్చి 9వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఏప్రిల్ 8వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులు రూ.250. జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.500 రిజిస్ట్రేషన్ రుజుము కింద చెల్లించాలి. అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.. ఆర్‌ఆర్‌బీ రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.రాత, వైద్య పరీక్షలు తదితరాల ఆధారంగా ఉద్యోగాల ఎంపిక ఉంటుంది. జులై 1, 2024 నాటికి టెక్నీషియన్ గ్రేడ్- సిగ్నల్ పోస్టులకైతే 18 నుంచి36 ఏళ్లు, టెక్నీషియన్ గ్రేడ్-పోస్టులకైతే 18 నుంచి 33 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. టెక్నీషియన్ గ్రేడ్- సిగ్నల్ పోస్టులకు నెలకు రూ.29,200, టెక్నీషియన్ గ్రేడ్-పోస్టులకు నెలకు రూ.19,900 వరకు జీతంగా చెల్లిస్తారు. ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. విద్యార్హతలు, ఎంపిక విధానం, సిలబస్ వంటి వివరాలు వివరణాత్మక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలుసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు..**

**మొత్తం పోస్టుల సంఖ్య పోస్టుల సంఖ్య: 9000**

**టెక్నీషియన్ గ్రేడ్-సిగ్నల్ పోస్టుల సంఖ్య: 1,100**

**టెక్నీషియన్ గ్రేడ్- పోస్టుల సంఖ్య: 7,900**

**ముఖ్యమైన తేదీల వివరాలు..**

**ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: మార్చి 9, 2024.**

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 8, 2024.**

# రేపే టీఎస్ ఎప్‌సెట్-2024 నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్ : ఈ నెల 21వ తేదీన టీఎస్ ఎప్‌సెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు జేఎన్టీయూ %--% హైదరాబాద్ ప్రకటించింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీఎస్ ఎస్‌సెట్‌ను జేఎన్టీయూ నిర్వహిస్తోంది. బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసి, 26వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తమ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.ఏప్రిల్ 8 నుంచి 12వ తేదీ మధ్యలో విద్యార్థులు తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చు. రూ. 250 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 9వ తేదీ వరకు, రూ. 500 ఆలస్యం రుసుంతో ఏప్రిల్ 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ. 2500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 19 వరకు, రూ. 5000 ఆలస్య రుసుంతో మే 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.మే 1వ తేదీ నుంచి దరఖాస్తుదారులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 9, 10వ తేదీల్లో ఇంజినీరింగ్ కోర్సులకు, మే 11, 12 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ప్రవేశ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు.ఈ ఏడాది ఫస్టియర్, సెకండియర్‌కు సంబంధించిన 100 శాతం సిలబస్‌తో టీఎస్ ఎప్‌సెట్‌ను కండక్ట్ చేయనున్నారు. ప్రవేశ పరీక్ష ఇంగ్లీష్ %--% తెలుగు, ఇంగ్లీష్ %--% ఉర్దూ భాషల్లో ఉండనుంది. తెలుగు లేదా ఉర్దూ వెర్షన్‌లోని ప్రశ్నల్లో తేడాలుంటే ఇంగ్లీష్ వెర్షన్‌నే ఫైనల్‌గా తీసుకుంటారు. ఇతర వివరాల కోసం 7416923578, 7416908215 హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చేయొచ్చు.




# సమ్మక్క-సారలమ్మ చరిత్ర ప్రపంచానికి తెలిసేలా శిలాశాసనాలు : మంత్రి సీతక్క



ములుగు,వాస్తవ తెలంగాణ న్యూస్ : సమ్మక్క - సారలమ్మ యుద్ధ పోరాటం, తల్లుల చరిత్ర వెయ్యేళ్లు గుర్తుండిపోయేలా శిలాశాసనం ఏర్పాటు చేయనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వెల్లడించారు. మంగళవారం మేడారం లోని మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఆసియా లోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క %--% సారలమ్మ జాతరను జాతీయ పండుగ గా గుర్తించేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. జాతర అనంతరం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మినీ జాతర కల్లా మేడారంఅభివృద్ధి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు 60 లక్షల మంది భక్తులు అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని, కోటి దాటే అవకాశం ఉందని వివరించారు.జాతర నిర్వహణకు భక్తుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి రూ. 110 కోట్లను కేటాయించారన్నారు. హన్మకొండ నుంచి పస్రా, తాడ్వాయి నుంచి మేడారం వరకు 4 లైన్ల రోడ్లు వెడల్పు చేశామని తెలిపారు. జాతరలో 16,000 వేల మంది కింది స్థాయి సిబ్బంది పనిచేస్తున్నట్లు వివరించారు. 12వేల మంది పోలీసు సిబ్బంది పనిచేస్తున్నారని వివరించారు.రేపు వనం నుంచి గద్దె పైకి .ఈ నెల 21న సాయంత్రం కన్నేపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజు, పోనుగొండ్ల నుంచి పగిడిద్దరాజులు గద్దెల పైకి చేరుకుంటారని మంత్రి తెలిపారు. 22న చిలకులగుట్ట నుంచి సమ్మక్క తల్లిని ఎస్పీ గౌరవ వందనం తో గాలిలో తుపాకీ పేల్చి , పూజారులు గిరిజన సాంప్రదాయాలతో గద్దె పైకి తీసుకొస్తారని అన్నారు. 23న అమ్మవార్లు గద్దెలపై కొలువు తీరుతారని, ఆ రోజు భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని, 24న తిరిగి అమ్మవార్లు వన ప్రవేశం చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎండోమెంట్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పాలనలో ముస్లింల వికాసం : సోమిరెడ్డి

**మనుబోలు సీ.పి.ఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి ముస్లీం మైనారిటీల ఆత్మీయ సమావేశం.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :తెలుగుదేశం హయాంలోనే మైనార్టీల వికాసం జరిగిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మనుబోలు పట్టణంలోని సీ.పి.ఆర్ కళ్యాణ మండపంలో సర్వేపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్.కె. అమీర్ బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముస్లీం మైనారిటీల త్మీయ సమావేశం జరిగింది.స్థానిక హైవే నుంచి కళ్యాణ మండపం వరకు ఒక కిలోమీటర్ మేర , టీడీపీ నాయకులు,మైనార్టీ నాయకులంతా కలిసి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సోమిరెడ్డి మాట్లాడుతూ, విద్య ద్వారానే వికాసం సాధ్యమని భావించిన చంద్రబాబు ముస్లింలలో విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారన్నారు. విదేశీ విద్యకు పెద్దఎత్తున సాయం అందించి ముస్లిం విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. ముస్లింల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపారన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థిక సాధికారతకు చేయూతనిచ్చారన్నారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం ఆడపిల్లల పెళ్లికి సాయం చేశారన్నారు. పవిత్ర రంజాన్‌కు కానుకలు అందించడంతో పాటు మసీదుల నిర్మాణం, మరమ్మతులకు నిధులు కేటాయించారన్నారు. ఇమాం, మోజామ్‌లకు వేతనాలు అందించిన ఘనత చంద్రబాబుదన్నారు. హజ్ యాత్రకు ఆయన చేసిన సాయం మరువలేనిదన్నారు. చంద్రబాబుతోనే మైనార్టీల మనుగడ సాధ్యమని, ఆయన వెంట నడిచి ముస్లింలు తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. వైసీపీ పాలనలో ముస్లింల కోసం ఏమేర వెచ్చించారో వైసీపీ నాయకులను నిలదీయాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్, చంద్రబాబులు లౌకిక పాలకులని, వారి పాలనలోనే అన్ని వర్గాలకు శ్రేయస్కరమన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన స్టేట్ మైనారిటీ నాయకులు మౌలానా మస్తాక్, నాగుళ్ మీరా మాట్లాడుతూ, జగన్ పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయన్నారు. మైనార్టీల అభ్యున్నతిని గాలికి వదిలేసిన జగన్ వారికి కేటాయించిన నిధులు సైతం పక్కదారి పట్టించాడని ఆరోపించారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పాలని కోరారు.



# నీళ్ళ లేక విద్యార్థుల వెతలు





**పిల్లలకి ఎందుకు ఈ బాధ**

ఉదయగిరి ఫిబ్రవరి 20 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ వెంకటరావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు తాగునీటికి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్వయంగా వారే ఊర్లోకి వెళ్లి నీళ్లు మోసుకుని వచ్చే పరిస్థితి ఎదుర్కొంది.పాఠశాలలో ఉన్న మంచినీటి బోరు గత పది రోజుల క్రితం చెడిపోయింది. మధ్యాహ్న భోజన పథకం లోకి తాగునీరు కూడా లేని పరిస్థితి ఏర్పడడంతో పది రోజుల నుంచి విద్యార్థులే తమకు కావలసిన నీటిని గ్రామంలో నుంచితెచ్చుకుంటున్నారు. చిన్నపిల్లల చేత అలాంటి పనులు చేయించకూడదని అయినా తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందనిఉపాధ్యాయులు అంటున్నారు. సమంత శాఖ అధికారులు స్పందించి బోరును వెంటనే మరమ్మతులు చేయాలని లేకపోతే ఎండలో విద్యార్థులు నీళ్లు మోసేందుకే సగం సమయం వృధా అయిపోతుందని ఇక చదువుపై దృష్టి ఎలా ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు.

# ప్రజాసేవకులకు వందనం ఎంపీ ఆదాల.





**నిస్వార్ధసేవకు నిండు మనస్సుతో అభినందనలు**
**1, 2, 12,17, 18, 19 డివిజన్ల వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలతో సత్కారం.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం తరఫున పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లు అందరికీ శుభాభివందనాలు తెలియజేస్తున్నానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నిస్వార్ధంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలు అందిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులను నిండు మనసుతో అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మానవసేవే మాధవ సేవగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో కీలకభూమిక పోషిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులకు భవిష్యత్తులో మంచి మేలు జరుగుతుందని ఆ దిశగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నిస్వార్ధంతో ప్రజా సేవలందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను, పథకాలను ఎప్పటికప్పుడు అవినీతి రహితంగా, ఎటువంటి దళారీ వ్యవస్థకు చోటు లేకుండా ముఖ్యమంత్రి జగనన్నకు సైనికులుగా నిలబడిన గ్రామ, వార్డు, సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్ల అందరిని మనస్ఫూర్తిగా మరోసారి అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ లోని పరమేశ్వరి కళ్యాణమండపంలో 1, 2, 12,17, 18, 19 డివిజన్ల వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులు పొందిన వాలంటీర్లకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రశంస పత్రాలు, షీల్డ్స్ అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి, క్లస్టర్ – 1 అధ్యక్షుడు ముడియాల రామిరెడ్డి, 1, 2 డివిజన్ల కార్పొరేటర్లు జానా నాగరాజ్ గౌడ్, పి రామ్మోహన్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,లేబురు పరమేశ్వర్ రెడ్డి, వాల్మీటి లక్ష్మీ నర్సారెడ్డి నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, నెల్లూరు ప్రసన్న కుమార్ రెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, పాముల రమణయ్య, 18 వ డివిజన్ కార్పొరేటర్ టి అశోక్ కుమార్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ధారా వంశీ, 19వ డివిజన్ ఇన్చార్జ్‌లు వారాల లక్ష్మీనారాయణ, పచ్చ రవి, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తదితరుల తో పాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా వైఎస్ఆర్సీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ లక్ష్మీసునంద వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డు సచివాలయాల సిబ్బంది, సన్మాన గ్రహీతలైన వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

## -ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామంలో రైతు సహకార సంఘ అధ్యక్షులు గిరి. భోగారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు . గ్రామ సచివాలయ బిల్డింగ్ ను,రైతు భరోసా కేంద్రంలోని గిడ్డంగిని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ కోటగిరి.శ్రీధర్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పంపిన వైఎస్ఆర్సిపి ప్రతినిధిగా లు లోకల్ అభ్యర్థులు ఏలూరు పార్లమెంట్ వై ఎస్ ఆర్ సి పి అభ్యర్థి కారుమూరు.సునీల్, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ అసెంబ్లీ వైసిపి పార్టీ అభ్యర్థి కంభం. విజయ రాజులను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. అందరం ఒకే కుటుంబంగా ఉండి , ఏ ఇబ్బంది లేకుండా ఎటువంటి సమస్యలున్న అందరం కలిసి పరిష్కారం చేసుకుందామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మేడవరపు. అశోక్ బాబు, చింతలపూడి జడ్పిటిసి నీరజ, ఎంపీపీ డాక్టర్




రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు మిరియాల. దిలీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా...

- **జిల్లాలో 490 మంది కొత్త జంటలకు రూ. 409 కోట్లు జమ**
- **ఆడపిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుండా ఆర్థిక సాయం.**
- **ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి**

నెల్లూరు, ఫిబ్రవరి 20 (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :పేదరికం నుండి బయటపడాలంటే చదువే బ్రహ్మాస్త్రమని భావించే గౌరవ ముఖ్యమంత్రి ఆశయాల మేరకు బాలికా విద్యను ప్రోత్సహిస్తూ, జిల్లాలో వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాది తోఫా పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాది తోఫా పథకాలకు సంబంధించిన ఆర్థికసాయాన్ని తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ యం హరినారాయణన్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లాలోని 409 జంటలకు సంబంధించిన

4.09 కోట్ల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆడపిల్లల తల్లిదండ్రుల ఖాతాల్లో సీఎం జమ చేశారన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్, డిసెంబర్లో వివాహాలు చేసుకున్న వివిధ వర్గాల వారికి ఈ ఆర్థిక సాయం అందజేశారన్నారు. నిరుపేద తల్లిదండ్రులు వారి



పిల్లల వివాహాన్ని గౌరవప్రదంగా చేసేందుకు, అందుకుగాను అప్పులపాలు కాకుండా ఉండేందుకు సామాజిక బాధ్యతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్




షాది తోఫా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పదవ తరగతి అర్హతగా నిర్ణయించినందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదువుకుంటారనే సదుద్దేశంతో పథకాలనురూపొందించారన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ఆడపిల్లలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయోపరిమితిని విధించినట్లు చెపాఎరు. అర్హులైన ప్రతి ఒక్కరికి సచివాలయాల ద్వారా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి సాంబశివారెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, ఏస్సీ సంక్షేమ సాధికారిత అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మా కుటుంబంలో వెలుగులు నింపిన సీఎం జగనన్న. షేక్ షాజిద, రంగనాయకులపేట, నెల్లూరు షాదీతోఫా పథకం ద్వారా నేను కూడా లబ్ధిదారుని గా ఆర్థిక సాయం అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. నా భర్త రేషన్ బియ్యం వాహనం డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ప్రతినెలా రూ. 18వేలు ప్రభుత్వం జీతం గా ఇస్తుంది. మా అత్తమ్మకు ప్రతి నెల పింఛన్, చేయూత వంటి పథకాలు అందుతున్నాయి. మాలాంటి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందాన్ని రెట్టింపు చేసిన జగనన్నకు మా జీవితమంతా ఋణపడి ఉంటాను.ప్రతి కుటుంబంలో సంతోషం జీవిస్తోంది. దామెర్ల కమల, గంగవరం, కోవూరు మండలం.నేను ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నాను. జగనన్న సీఎం అయిన తర్వాత ప్రతి కుటుంబంలో సంతోషం రెట్టింపు అయింది. ఎటువంటి లంచాలకు తావు లేకుండా పెద్ద మెంత్తంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇటీవలే వివాహమైన నాకు ఎవరు చుట్టూ తిరగకుండానే లక్ష రూపాయలు కళ్యాణమస్తు పథకం ద్వారా అందించడం ఊహించలేకున్నాను. జగనన్నే మళ్లీ సీఎంగా ఉండాలని, పేదల జీవితాల్లో వెలుగులు ఇలాగే

# ప్రతి జీవితం ఒక కథలా మారుతుంది...

నీ కథ పక్కవారికి చరిత్ర గా నిలుస్తుంది మేకపాటి గౌతమ్ రెడ్డి అన్న.... నీవు లేవు అన్న నిజం కలగానే మమ్మల్ని వెంటాడుతుంది.... ఆరడుగుల ఎత్తు తేజో దీపమైన నీ రూపు మా కళ్లలో మెదులుతుంది.... లిమెట్ట ప్రాంతాల ప్రజలపై నీ ప్రేమ ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గం ల అభివృద్ధి చేయాలని ప్రతి క్షణం నీవు పడిన ఆరాటమ్ .. మంత్రి గా ఆంధ్రా కి పెట్టుబడులు తెచ్చి యువతీ యువకులు కి ఉపాధి కల్పించాలి అన్న మీ తపన మా మదిలో మెదులుతూనే ఉంది.....లి ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి...... లిచిన్న వయసులోనే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం లో కీర్తి ని గడిస్తున్న నిన్ను చూసి ఈర్ష్య పడి మా నుండి ఆ భగవంతుడు తీసుకెళ్లినా నువ్వు మా మదిలో ఎప్పుడూ బ్రతికే ఉంటావు మేకపాటి గౌతమ్ రెడ్డి అన్న. ఓటమెరుగని నేత గా నిత్యం ప్రజా సేవ లోనే పరితపిస్తూ ప్రజా సేవలోనే మన నుండి దూరమై మన మేకపాటి గౌతమ్ అన్న రేపటితో 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రేపు నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి లోని స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి అగ్రికల్చర్ కలాశాల ప్రాంగణం లో మేకపాటి కుటుంబ సభ్యుల ఆద్వర్యం లో 2 వ వర్ధంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించబడును... ఈ కార్యక్రమం కి విచ్చేసే ఆడపడుచులు అందిరికీ గౌతమ్ అన్న గుర్తుగా చీర జాకెట్ ఇవ్వడం జరుగుతుంది... కావున ఉదయగిరి ఆత్మకూరు నియోజకవర్గం లలో మేకపాటి కుటుంబం అభిమానులు గౌతమ్ అన్న ని అభిమానించే ప్రతి ఒక్కరు




ఈ కార్యక్రమం లో పాల్గొని మేకపాటి గౌతమ్ అన్నకి ఘనంగా నివాళులు గౌతమ్ అన్న ఆశయాలను కొనసాగిద్దాం. జోహార్

# స్మృతివనం శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన మాజీ ఎంపీ మేకపాటి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరిలోని మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ద్వితియ వర్ధంతిని పురస్కరించుకుని శంఖుస్థాపన చేయనున్న స్మృతివనం శంఖుస్థాపన ఏర్పాటు పనులను మంగళవారం నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పరిశీలించారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున ఏర్పాటు చేయనున్న స్మారక స్మృతివనం అందరికి ఉపయోగపడే విధంగా పర్యాటక కేంద్రంగా వెలుగొందాలని, ఆ మేరకు నిర్మాణాలు చేయాలని ఆర్కిటెక్ ఢిల్లీబాబుకు సూచించారు. ఈ సందర్భంగా నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు అందచేశారు. అనంతరం మేకపాటి గౌతమ్ రెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించే సభా స్థలిని పరిశీలించి ప్రజాప్రతినిధులు, నాయకులకు పలు సూచనలు అందచేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో పాటు అభిమానులకు ఎలాంటి లోటుపాట్లు




లేకుండా ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం అన్నదాన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, చీరలు పంపిణీ తదితర కార్యక్రమాలు సవ్యంగా జరిగేల ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనులను పర్యవేక్షించాలని, ఎవరికి ఎలాంటిలోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ తాజుద్దీన్ మండల స్థాయి అధికారులు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# నిధులు లేక ఆగిన పనులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో నిర్మిస్తున్న హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గుత్తి దార్ పనులను నిలిపివేశారు ఆ భవనం పుస్తకం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి భవనం పూర్తి అయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు

# కాంతి విద్యార్థుల మరో ఘనత



ఆర్మూర్ ఫిబ్రవరి 20, వాస్తవ తెలంగాణ న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో సోమవారం సబ్జెక్ట్ నాలెడ్జ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్‌లోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో కాంతి పాఠశాలకు చెందిన అభినయ్ రంగోజీ (%శ ర్ఎ%) విజేతగా ప్రకటించారు. మనస్విని, సుజల్ కన్సొలేషన్ బహుమతులు సాధించారు. కాంతి హైస్కూల్ ఫౌండర్-కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి వారి అద్భుతమైన ప్రదర్శనను అభినందించారు మరియు ఇతర విద్యార్థులందరూ దీనిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఆర్మూర్ అధ్యక్షుడు పట్వారి గోపీకృష్ణ, మాజీ అధ్యక్షుడు పుష్పాకర్ రావు, కోశాధికారి లక్ష్మీనారాయణ, సెక్రెటరీ పట్వారి తులసి పాల్గొన్నారు.

# దళిత మాదిగుల భూములను కాపాడండి

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**
**దళితుల భూములు బడా బాబులు చేతుల్లోకి**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : దళితలమైన మాదిగలకు 1971లో మా పూర్వీకులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కాపాడాలని తహశీల్దార్ నెహ్రూ బాబుకు ఏపీ ఎంఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ హయాంలో 1971లో స్థానిక అరుంధతి-పాలెంలో నివసిస్తున్న దళితులమైన మా పూర్వీకులకు భూములను మంజూరు చేశారని అప్పటినుండి ఇప్పటివరకు మెట్టపైర్లు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కొందరు రాజకీయ నాయకులు



ప్రభావంతో మా పేర్లను తొలగించారని తొలగించిన వారిలో కొందరు దళితులు నగదును ఇచ్చి తొలగించిన పేర్లను నమోదు చేసుకున్నారు నగదు చెల్లించలేని దళితుల భూములు ఎప్పటికీ ప్రభుత్వ కాలనీ స్థలం అని చూపిస్తూ ఉండడంతో ఇటీవల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్నడంతో కొంతమంది అక్రమ దారులు మా భూములపై కన్నేసిన చదును చేసుకునేందుకు సిద్ధమయరని వారి నుండి మా భూములు రక్షణ పొందుటకు ప్రస్తుతం ఆన్లైన్లో మా భూములకు మా పేర్లపై నమోదు చేసి అనుభవంలో ఉండేలా చూడాలని వారు కోరారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ సంబంధిత విఆర్ఓ కు పంపి వెంటనే పరిశీలన చేసి తగు న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ దళితులమైన మాదిగల భూముల దగ్గరకు వస్తే ఎంతటి వారైనా సహించేది లేదని మా దళిత సంఘం తరపున ఎంత దూరమైనా పోరాడి సాధించుకుంటామని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మా భూములను కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



ఆర్మూర్ ఫిబ్రవరి 20, వాస్తవ తెలంగాణ న్యూస్ :శాసనసభ లో బీసీ సమగ్ర కుల గణన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో లిఆర్మూర్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ కి పాలాభిషేకం చేయడం జరిగింది అలాగే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు మొత్తం కాంగ్రెస్ కు ఓటు వేసి అధికారం తెచ్చినట్లే. లోక్ సభ ఎన్నికల్లో కూడా 17 స్థానాలు గెలిచే విధంగా ప్రయత్నిస్తామని తెలియజేస్తూ. ఇది చారిత్రాత్మక నిర్ణయం అని బీసీలు పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తన ప్రేమను చాటుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ ల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయిబాబా, జిమ్మి రవి, తోపారం భగత్,పింజ అభినవ్ రాజ్,భూపందర్, చిట్టి రెడ్డి,చిట్యాల రవి కొంత మురళి ,మీసాల రవి మరియు కాంగ్రెస్ నాయకులు ,వినయన్నసైన్యం సభ్యులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు



ఖమ్మం వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 20 : వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో నగరం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలుగు విభాగం వారి సహకారంతో బోటనీ లెక్చరర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సంఘం అధ్యక్షురాలు పి.ఆర్.దేవి మరియు తెలుగు విభాగం ప్రొఫెసర్ %ణతీ% జూపూడి మార్జియాన హాజ౾ ౖనారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఎనలేని సేవ చేశారని అటువంటి గొప్ప మహిళా మూర్తి జీవిత చరిత్రను వ్యాసాలుగా రాయడానికి విద్యార్థులు ముందుకు రావాలని ఇలాంటి సామాజిక ఉద్యమకారుల జీవిత చరిత్ర రాయడానికి వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు . కళాశాల అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు అనంతలక్ష్మి , మణి , సహాయ కార్యదర్శి ఇ.నాగలక్ష్మి , రమ్య , కళాశాల లెక్చరర్స్ కె ఇందిరా (ఎకనామిక్స్ ) , %ణతీ. చీ% పద్మావతి (ఇంగ్లీష్ ) , %ణతీ%. కె పద్మారాణి (హిందీ ) , సి ఎహె శ్రీనివాస్ (తెలుగు) , పి.శ్రీనివాస్ (తెలుగు) మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# ఓటమి ఫ్రేస్టేషన్ తోనే జర్నలిస్టులపై దాడులు

## సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు



కావలి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :అనంతపురంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి అరాచకాలకు పరాకాష్ట అని సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కండ్లగుంట మధుబాబు నాయుడు. అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ నేతల్లో ఓటమితో కూడిన భయంతో పాటు ఫ్రేస్టేషన్ తో ఫీక్ కు చేరి అందులో భాగమే మొన్న అమరావతిలో ఈనాడు రిపోర్టర్ పై దాడికి తగబడ్డారన్నారు నిన్న అనంతపురంలో పోలీసుల సమక్షంలోనే ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ను విచక్షణ రహితంగా కొట్టారు విది నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు ఫోటోలు తీస్తుంటే వైసీపీ నేతలకు అంత ఉలుకెందుకు వైసీపీ ప్రభుత్వానికి రాజ్యాంగమంటే పూర్తిగా లెక్కలేకుండా పోయింది ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా పై దారుణాలు కు దిగుతుంటే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడుదని ఆయన ప్రశ్నించారు ఈనాడు, ఆంధ్రజ్యోతి జర్నలిస్టులందరికి సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మధుబాబు నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ సీటు ఇచ్చినందుకు కృతజ్ఞతలు



ఖమ్మం వాస్తవ తెలంగాణ :అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ సీటు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ యాదవ కులానికి గుర్తింపునిచ్చి అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ సీటు ఇచ్చి, సముచిత గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పెద్దలకు అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మ౦-౼సభ కార్యాలయంలో అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ టికెట్ ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి కృతజ్ఞతాపూర్వక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెలు ఇస్తానని, యాదవులను, కురుమలను కోటీశ్వరులను చేస్తానని అభివృద్ధి చేస్తానని వాగ్దానాలు చేయడంవల్ల , కురుమ యాదవులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గతంలో గెలిపించడం జరిగిందని, ఏరు దాటాక తప్ప తగలేసినట్లుగా, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది యాదవ కురుమల జనాభా ఉంటే కేవలం 3 లక్షల మందికి గొర్రెలను ఇచ్చి చేతుల దులుపుకొని డీడీలు కట్టించుకుని మిగతా వారికి గొర్రెలను ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం జరిగిందని,ఏది ఏమైనా బి ఆర్ యస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సంకల్పంతో కురుమ యాదవులు ఏకత్రాటిపై నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి గెలిపించుకోవడంజరిగిందని, తెలిపారు. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ అండదండలతో అనేక అవకతవకలు జరిగాయి. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో యాదవులు కురుమలకు చట్టసభలలోగాని, రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులలో గాని ప్రాతినిధ్యం కల్పించాలని, డీడీలు కట్టిన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో దుబాకుల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, చేతుల నాగేశ్వరరావు, జోన బోయిన పాపయ్య, గూదే భద్రయ్య, రాచబంటి రవి, పొదిల పెద్ద పాపారావు, కాల్వ నరసింహారావు పొదిల నరేష్, చింతల ఉపేందర్ పొదుల బిక్షం తదితరులు పాల్గొన్నారు

# వధాన్యత చాటుకుంటున్న విక్రముడు సహాయం కోరిన వారికి సహకారం

## అందిస్తున్న మేకపాటి విక్రమ్ రెడ్డి

మర్రిపాడు(ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ఆత్మకురు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సహాయం కోరిన వారికి సహకారం అందిస్తు తమ వధాన్యతను చాటుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు .ఒక వ్యక్తి మరొకరికి సహాయం చేసినట్లే, ఇతరులకు స్వయంగా వెళ్లి సహాయం చేయడానికి ఇది ఇతరులను ఉద్ధరిస్తుందని నియోజకవర్గ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.దయ యొక్క ఒక చిన్న చర్య చాలా దూరం వెళ్ళగలదు.హౌనం సహాయం చేసిన వ్యక్తుల ముఖాలను మీరు గుర్తుంచుకోకపోవచ్చు, కానీ వారు మీ దయను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సహాయం పొందిన ప్రతిఒక్కరు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. జీవితంలో సంపాదించిన సంపద





కూడా ఎల్లవేళలా ఉండక పోవచ్చు కానీ సహాయం చేసిన తర్వాత వారి నుండి పొందిన దీవెనలు మీకు కలకాలం ఎప్పటికీహౌమిమ్మల్ని కాపాడుతూనే ఉంటాయనేది నిత్య సత్యం.నాయకత్వం అంటే భాగస్వామ్యం, సహకారం, మార్గదర్శకత్వం,అని నమ్మిన మీ సిద్ధాంతానికి ఎల్లవేళలా మీకు రుణపడి ఉంటామని ఆర్థిక సహకారం



పొందిన ప్రతి ఒక్కరి నోట వింటున్నమాట.

# శివ మహా పడిపూజాలో పాల్గొన్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండలం డోవుర్ లొంక తండ హనుమాన్ మందిర్ వద్ద సోమవారం రాత్రి జరిగిన శివ స్వాముల మహా పడిపూజాలో పాల్గొన్న నారాయ-ణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని శివయ్య ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద మండల పార్టీ అధ్యక్షులు మేత్రి పండరి, గ్రామ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ స్వామి, మరియు శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా సందర్భంగా రావుల రాజేందర్ సన్మానం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు రావుల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా నియమితులైన సందర్బంగా ఈరోజు గోదావరిఖని లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యాక్షురాలు మాతంగి రేణుక,బీజేపీ జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్, బీజేపీ అడ్డగుంటపల్లి జోన్ మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్,బీజేపీ నాయకులు కుమ్మరి మల్లేష్,గుండ్రతి మల్లయ్య,వడ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో బస్సుల కోసం ప్రయాణికుల ధర్నా





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కొత్త బస్టాండ్ సమీపంలో మెయిన్ రోడ్ పై మహిళల ధర్నా చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటల నుండి నారాయణఖేడ్ ఒక బస్సు కూడా లేదు అని కాకుండా మెదక్ రూట్ లో గాని గజ్వేల్ రూట్ లో గాని సంగారెడ్డి నుంచి ప్రయాణికులు నీ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు మేము పెళ్లిళ్లు ఉండటం వల్ల పల్లె ప్రాంతాలకు గాని పట్టణ ప్రాంతాలకు గాని వెళ్లాలి బస్సులు ఒక్కటి కూడా పల్లె ప్రాంతాలకు వెళ్ళవలసిన చోటుకు వెళ్లకుండా ఎక్కడ పోయాయని మేనేజర్ కడగా బస్సులన్నీ మేడారం జాతర వేశామని చెప్పారు. పెళ్లిళ్లు అయిపోయాక మేము ఏమి చేయాలని ఎక్కడ వెళ్లాలని ప్రయాణికులు ద్విగ్ బంతి చెందారు ఒకరి ఎక్కువ తిండి లేక ఒకరికి నీళ్లు లేక ఆకలి మంటలతో ఏమి చేయలేని దీనస్థితిలో బస్సులు ఆపుతూ అది ఉన్న ఒక్క బస్సు ముందు మహిళ ప్రయాణికులు ధర్నాకు దిగారు.

# నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సినీ నటుడు సోను సూద్

శంషాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్: శంషాబాద్ మండల పరిధిలోని సిద్దంతి లో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారభించిన సినీ నటుడు సోను సూద్, దాత కందుకట్ల సిద్దారెడ్డి సహకారం అత్యాధునిక హంగులతో నిర్మిచారు. పాఠశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో భవనం పునర్మిర్మానానికి శంషాబాద్ కు చెందిన సిద్దులు రెడ్డి రూ. 80 లక్షల సొంత నిధులు వెచ్చించి, పాఠశాల భవనం, ప్రహరీ, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు టేబులు, బెంచీలు, పుస్తకాలు బ్యాగులు, యూనిఫార్మ్స్ సమకూర్చారు, ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల



విద్యార్థులు తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు...

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలి - ఎబివిపి



శంషాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శంషాబాద్ నగరంలో స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు మరెన్నో ఉద్యమాలతో ఏర్పడ్డ తెలంగాణలో విద్యార్థులకు ప్రభుత్వాలు మారిన స్కాలర్షిప్పు మరియు ఫీజు రీయింబర్మెంట్లు అందని ద్రాక్ష లాగానే ఉండిపోయాయి, ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మాత్రం మారడం లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పెండింగ్లో ఉన్నటువంటి రూ. 5300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు , శంషాబాద్ మండల తహసిల్దార్ నాగమణి స్పందించి, మీ సమస్యని కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో అల్ ఇండియా %=ఖవీ% కో కన్వీనర్ మణికంఠ, జిల్లా కన్వీనర్ మహేష్, ప్రాంతా ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల్, చరణ్, భార్గవ్, పవన్, నవీన్, తిరుపతి , అఖిల్, భార్గవి ,చందు ,శివ , చరణ్, సురేష్ రాథోడ్,,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి





## - రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంగారెడ్డి జిల్లా కార్యవాహ కొప్పుల రవి
## - మండల కేంద్రంలో ఘనంగా శివాజీ మహారాజ్ శోభాయాత్ర

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను హిందూ పరివార్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ యువకులు భారీ ఎత్తున హాజరై ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో అడుగడుగున పూల వర్షాలతో శివాజీ మహారాజ్ నినాదాలతో రాలిని నిర్వహించారు. అనంతరం చౌరస్తాలోని శివాజీ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంగారెడ్డి జిల్లా కార్యవాహ కొప్పుల రవి హాజరై శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని యువతకు బోధించారు. నేటితరం యువత ఆయన అడుగుజాడలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు ముద్దుల బల్ రెడ్డి, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్, నాయకులు ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, రవికాంత్ రెడ్డి, హిందూ పరివర్ సభ్యులు నవీన్ సాగర్, బాబు యాదవ్, ఉదయ్ సాగర్, జహంగీర్ యాదవ్, అంజి గౌడ్, సాయి గౌడ్, హర్షిత్ రెడ్డి, విజయ్ సాగర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ విషయం పట్ల అవగాహన పెంచుకోవాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఐర్లాండ్ టెస్ట్ పరీక్షలలో జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ అనేది చాలా ముఖ్యమైనదని విద్యార్థులు సైన్స్ విషయం పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు పెద్దపెద్ద మేధావులు సైన్స్ అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలుగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన మాట్లాడారు.




# విద్యార్థులు సైన్స్ విషయం పట్ల అవగాహన పెంచుకోవాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఐర్లాండ్ టెస్ట్ పరీక్షలలో జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ అనేది చాలా ముఖ్యమైనదని విద్యార్థులు సైన్స్ విషయం పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు పెద్దపెద్ద మేధావులు సైన్స్ అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలుగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన మాట్లాడారు.



# మహిళా దినోత్సవం వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగయ్య సమాజం ఆధ్వర్యంలో సర్వజనిక అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వచ్చేనెల 10వ తేదీన నిర్వహించనున్నారు ఈ వేడుకలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్కు ఆహ్వాన పత్రికను అందజేసి మంగళవారం మహిళలు ఆహ్వానించారు. సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ఆదినారాయణుడికి కాటా ప్రత్యేక పూజలు





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని ఆదినారాయణ స్వామి జాతర ఉత్సవాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు. అనంతరం భక్తుల సమక్షంలో రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీలు జానాబాయి, నాయకులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,పుట్ట నర్సింగ్ రావు శ్రీకాంత్ రెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.51వేల విరాళం

## భక్తిభావాన్ని చాటుకున్న ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్.

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ తన భక్తిభావాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి స్వామి దేవాలయం కోసం రూ.51వేలు విరాళంగా అందించారు. ఫౌండేషన్ ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయన ప్రార్థన మందిరాల నిర్మాణానికీ తన వంతుగా ముందుకుకొచ్చి సాయం అందించడాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు, గ్రామ



పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ కాలువ మాకొద్దు

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //కాలేశ్వరం కాలువలో బాగంగా కొండపోచమ్మ కాలువ పనులు నిలిపివేయాలని భూ నిర్వాసిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంగళవారం శివ్వంపేట మండలం చాకరమెట్ల లో నర్సాపూర్,శివ్వంపేట, మనోరాబాద్ మండలాల భూ నిర్వాసిత రైతులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలేశ్వరం కాలువతోపాటు కొండపోచమ్మ కాలువ నిర్మాణంతో తమ భూములను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, ఎకర, అరా ఎకర కొద్దిపాటి భూమి ఉన్న తమ భూములు కాలువలో పోతున్నాయని తెలిపారు. వ్యవసాయం పైన ఆధారపడి ఉన్న తాము రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమ బాధను అర్థం చేసుకొని కాలువను నిలిపివేసి తమను ఆదుకోవాలని ఆయా మండలాల భూ నిర్వాసిత రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహరెడ్డి, శేఖ గౌడ్,మహేష్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, పెంటయ్య,శ్రీశైలం,పోచయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎక్సైజ్ సాయ కమిషనర్ కు సన్మానం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి నూతన ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించారు. పెండింగ్ లో ఉన్నటువంటి టిఎఫ్టి లైసెన్సులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ ప్రముఖ




నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రియ మిత్రుడు జగన్ మోహన్ రావు ని పరామర్శించిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఈరోజు అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో జగన్మోహన్రావు నిన్న ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన విషయం తెలుసుకొని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వారి నివాసానికి



వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి పరామర్శించినారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని సన్మానించిన జ్యోతి బీమ్ భరత్ దంపతులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో గల జేపిఎల్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి దంపతులు



మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించా

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా సందర్భంగా రావుల రాజేందర్ సన్మానం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు రావుల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా నియమితులైన సందర్భంగా ఈరోజు గోదావరిఖని లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యాక్షురాలు మాతంగి రేణుక,బీజేపీ జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్, బీజేపీ అడ్డగుంటపల్లి జోన్ మండల



అధ్యక్షులు అరిగెల శ్రావణ్,బీజేపీ నాయకులు కుమ్మరి మల్లేష్,గుండ్రతి మల్లయ్య,వడ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ లో పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, వినాయక, శివాలయాల నిర్మాణం: కౌన్సిలర్ బిసోళ్ళ సంధ్యారాణి అశోక్ కుమార్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి బీర్ల రాజు:శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో నూతనంగా పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, వినాయక, శివాలయాలను నిర్మిస్తున్నట్టు మాజీ జెడ్పిటిసి, రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయాలను నిర్మించడానికి స్లాబ్ వేశామని ఆలయ స్థలదాత, నిర్మించు వారు, సంధ్యారాణి అశోక్ కుమార్ అన్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తన గణేష్ నగర్ వార్డును ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సొంత నిధులతో ఆలయాలను నిర్మిస్తున్నట్టు కౌన్సిలర్ తెలియజేశారు. కార్యక్రమంలో నటరాజ్, నరేష్, పూర్ణ, శ్రీను, కిషోర్, శివ, మధు, లక్ష్మణ్, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం రామగుండంను బొందల గడ్డగా మార్చారు

### కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఖజానాను పూర్తిగా ఖాళీ చేశారు ఎం ఎస్ రాజ్ ఠాగూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరిఖనిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని సరిదిద్దే ప్రయత్నంచేస్తున్నారు సి ఎస్ ఆర్ ఫండ్స్ ఇక్కడి నుండి పక్క జిల్లాలకు తరలించారు ఇక పై ఎలాంటి పరిస్థితి ఉ ండదు.స్థానికంగా ఉన్న కంపెనీల ప్రభావిత గ్రామాలకు మొదటి ప్రాధాన్యత అనంతరం మిగతా స్థలాలకు తరలించాలి. గత ప్రభుత్వం మన రాష్ట్రాన్ని అప్పుల్లో ఉంచితే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పుడ్చే పనిలో పడింది.అందులో భాగంగానే 6గ్యారంటిలను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు వేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కుతుంది.సామాన్యుడికి కూడా కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందేలా చేసినందుకు సిఎం. రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు.రామగుండానికి 29కోట్లతో ఆర్%డ% బి కి నిధులు కేటాయించారు.10కోట్లు డి ఎం ఎఫ్ టి, 10కోట్లు ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్.డివిజన్ మరియు గ్రామాలలో మరియు ప్రభుత్వ పాఠశాలలో, తాగుతిటి అవసరాల కోసం ఎమ్మెల్యే స్పెషల్ నిధుల నుండి 10కోట్ల రూపాయలను కేటాయించారు.గవర్నమెంట్ ఆసుపత్రి లో ట్రామా సెంటర్ సింగరేణి నుండి ఎస్ టి పి ల నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నాం.సింగరేణి సంబధిత ప్రాంతాలలో సింగరేణి వారి సహకారంతో రోడ్లు, డ్రైన్ లను ఏర్పాటు చేస్తాం.తిలక్ నగర్ లో సింగరేణి సహకారంతో స్కిల్ సెంటర్ ఏర్పాటు. మున్సిపల్ మరియు




ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని ఆపడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.ఇసుక, బూడిద దొంగ దందాలను ఆపడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.రామగుండం విజన్ అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.రానున్న తరానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే నా లక్ష్యం.శాసనసభ్యుడిగా ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించినందుకు, వారికి సేవ చేసే అవకాశం రావడం నాకు చాలా సంతోషంగా ఉ ంది.ఇప్పుడు ఉన్న ప్రభుత్వంలోని సిఎం లాంటి పెద్దలు అందరూ ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విషయం పై మాకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.34కోట్లతో లక్ష్మి నగర్ అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ని కలిసిన శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి బీర్ల రాజు:వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత రెడ్డిని, మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి లను నగరంలోని వారి నివాసంలో మంగళవారం శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణ, మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ బలం రోజురోజుకు పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇజాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, నాయకులు పెంటారెడ్డి, నసీరుద్దీన్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, ప్రశాంత్, శ్రీకాంత్,



అస్లాం ఉన్నారు.

# రామగుండం నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం గోలివాడ గ్రామం గోదావరి నది తీరం ఒడ్డున వెలిసిన లిసమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర సందర్భంగా ఈరోజు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీ సమేతంగా సమ్మక్క సారలమ్మ జాతర శిలాఫలకాన్ని ఆవిష్కరించి తేదీ 21-02-2024 నుండి 24-02-2024 వరకు జరుగు జాతర ఉ త్సవాలను ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వనదేవతలైన సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని దర్శనార్థం వచ్చే భక్తులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు ప్రసాదించండి వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర నిజంగా చాలా ఆధ్యాత్మికమైన జాతర అని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాత ఒడిలో సేద తీరి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం లాంటిదని సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు



అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు మరియు కమిటీ వారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తో పాటు, జాతర కమిటీ చైర్మన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు, పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాసిపేట శివాజీ నియామకం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారుల జాబితా సోమవారం సాయంత్రం ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఎక్స్ ఎమ్మెల్యే విడుదల చేశారు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతానికి చెందిన కాసిపేట శివాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామక పత్రాన్ని తీసుకోవడం జరిగింది కాసిపేట శివాజీ 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో వివిధ బాధ్యతలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను రాష్ట్ర కోశాధికారి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది తనపై నమ్మకం ఉ ంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి మరియు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే రోజుల్లో మరింతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు

# ఏపీ జెఏసి పిలుపుమేరకు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేసిన ఉద్యోగ జేఏసీ నాయకులు.

ఆలూరు ఫిబ్రవరి20 వాస్తవ తెలంగాణ న్యూస్:- జిల్లా కేంద్రమైన



కర్నూల్ లో ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ జేఏసీ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ జిల్లా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగ ,ఉ పాధ్యాయ, పెన్షన్ దారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మరియు పెండింగ్ లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలు డి ఎ, జిపిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, సరెండర్ లీవులు, పెన్షనర్ల అడిషనల్ క్వాన్ టామ్ పెన్షన్, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ సమస్యలను పరిష్కరించకపోతే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వారి



సమస్యలను పరిష్కరించి సక్రమంగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వమే ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ చైర్మన్ మోహన్, ఎన్జీవో సెక్రటరీ బాలకృష్ణ, పెన్షనర్స్ అధ్యక్షులు రామకృష్ణ, పెన్షనర్స్ సంఘ సభ్యులు గోవిందప్ప, మజార్ భాష, యు టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాసిం, ఎస్ టి యు మండల అధ్యక్షుడు అశ్విన్ కుమార్, ఏపీటీఎఫ్ జిల్లా సభ్యులు శేషయ్య, నాలుగవ తరగతి యూనియన్ అధ్యక్షులు రంగస్వామి, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు బసవన్న గౌడ్, ఎన్జీవో సభ్యులు ఉలగప్ప, ఎన్జీవోస్ ఆర్థిక కార్యదర్శి జి శేఖర్ మరియు అనేకమంది ఉపాధ్యాయ కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా విడుదల కావచ్చు పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించండి

### ఎన్నికల ప్రత్యేక అధికారి రాము నాయక్.

ఆలూరు ఫిబ్రవరి 20 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ గుండాల నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాము నాయక్ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల రూట్ ఆఫీసర్లు మరియు ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ నియోజకవర్గంలో నీ ఏఏ పోలింగ్ స్టేషన్లో సౌకర్యాలు లేవో తెలుసుకొని వెంటనే తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా గతంలో సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలను గుర్తించి గ్రామాలలోని గ్రామ పెద్దలను సమావేశపరిచి శాంతి భద్రతలను కాపాడే విధంగా చూడాలని ఆయన అన్నారు. సమయంలోనైనా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించవచ్చు కావున మనము అప్రమత్తంగా ఉండి పోలింగ్ స్టేషన్లో ఏ సమస్య లేకుండా చూసుకోవలసిన బాధ్యత మనపై ఉంది అని ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లో ఏ కొరత ఉన్నదో చూసి మా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మేము ఆ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. కొంతమంది రూట్ ఆఫీసర్లు అధికారితో మాట్లాడుతూ బండగట్టు, కరడికొండ, హెూలగుంద, వంద వాగలి, భైరవాణికుంట, మరియు మొలగవల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్ 153,154,156, ఎం కొట్టాల 184 స్టేషన్లో ఫ్యాన్లు లైట్లు టాయిలెట్లు తాగునీటి సౌకర్యం సరిగా లేవని అధికారికి తెలియజేశారు. దించిన అధికారి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఏ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఈ శ్రీరాములు, డి.టీ. విజయ్ కుమార్, ఆర్ ఐ బసవన్న గౌడ్, ఈవోపీఆర్డి ప్రకాష్ నాయుడు, ఎంఈఓ కోమలిదేవి, ఏ ఎస్ ఐ లు




చంద్రశేఖర్, తిరుపాల్ నాయక్, హెడ్ కానిస్టేబుల్లు జానీ వాకర్, రంగయ్య, గిడ్డయ్య, నరసింహ నాయక్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్, జేఈలు చౌడారెడ్డి, రామ్ లీలా, మరియు

# ఘనంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు.



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేటమండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ద్వాజారోహణ, చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద ఘోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 21న స్వామి వారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, ఎదురుకోలోత్సవం, మూల మంత్రము, హోమం కార్యక్రమాల అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం ఏళ్ల రాజశేఖర్ రెడ్డి బోడే శ్రీనివాసరెడ్డి పల్లె మల్లికార్జున్రెడ్డి పాండు యాదవ్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 22న పరివార దేవతల మూల మంత్ర హోమాలు, చండీ హోమం, రుద్ర హోమం, మహా పూర్ణాహుతి హారతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. గ్రామం, ఇతర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# మల్కాజిగిరి సర్కిల్లో శానిటేషన్ సమస్యను మెరుగుపరచాలి: మేకల సునీత రాము యాదవ్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి : మల్కాజిగిరి సర్కిల్లో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సిబ్బందిని పెంచి శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం కౌన్సిల్ సమావేశంలో పాల్గొని గల మెత్తారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు సర్కిల్ లో ఉన్న ఆరు డివిజన్లలో శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సిబ్బందిని పెంచి శానిటేషన్ సమస్యను

# జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ వినతి పత్రం అందజేసిన: కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మౌలాలి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించమని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ కి లెటర్ ఇచ్చిన మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్. అదేవిధంగా మౌలాలి డివిజన్ ను వివక్షకు గురి చేశారనీ, పన్నుల వసూళ్లలో మాత్రం మౌలాలి నుంచి అధికంగా వసూల్ అవుతున్నా , అభివృద్ధికి మాత్రం నిధులు కేటాయించడం లేదని, పెండింగ్ పనులను కూడా పూర్తి చేయడం లేదని కౌన్సిల్లో మాట్లాడిన మౌలాలి కార్పొరేటర్. ఎన్నో ఏళ్ళుకా దీనిని వాసులు ఎదుర్కొంటున్న సమస్యను ఎవరు పట్టించుకోవడంలేదని నాలాలో పేరుకుపోయిన చెత్త సంవత్సరాలు తరబడి అదేవిధంగా ఉంటుందని శుభ్రం చేయడం లేదని అన్ని డివిజనుల కు నిధులు కేటాయిస్తూ మౌలాలికి మాత్రం చేయడం లేదని మల్కాజిగిరి నుంచి ఎంపికైన ఎంపీగా ఎంపికైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కూడా అయ్యారని కానీ మల్కాజిగిరి పరిస్థితి మాత్రం ఏమీ మారలేదని ఈ సందర్భంగా

# పిట్లంలో అంత్యక్రియలకు ఆర్థిక సాయం



పిట్లం సుధీనం న్యూస్: కామారెడ్డి జిల్లా జిల్లా పిట్లం మండల ఎస్సీ కాలనీకి చెందిన మద్దెల బాలావ్వ అకస్మాత్తుగా మరణించారు. మంగళవారం వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని పరామర్శించి అంత్యక్రియల కోసం గ్రామ పత్తి సంతోష్ సాకారంతో బొడ్ల రాజు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు,అలాగే కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కిష్టాపూర్ విజయోత్సవ సభలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే





పిట్లం సుధీనం న్యూస్ ఫిబ్రవరి 20 :పిట్లం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో విజయోత్సవ సభ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ గ్రామంలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని గ్రామ ప్రజలు కోరడంతో గ్రామానికి ఈ వారంలో ఒక బోర్ వేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయకుండా జుక్కల్ ప్రజలను మోసం చేసిందని తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా సి.సి రోడ్డు పనులు త్వరలో మొదలుపెడుతామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలియజేశారు. ప్రతి ఒక్కరి కష్టానికి తగిన ఫలితం ఉంటుందని, ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. అనంతరం గ్రామ ప్రజలు శాలువతో సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాంరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణలో సాగు, తాగునీటి కష్టాలు..

## నీటి పారుదల శాఖ మంత్రి నియోజకవర్గంలో రైతుల నిరసన

సూర్యాపేట : తెలంగాణలో సాగు, తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. తాగునీరు లేక తడిగొంతులు ఆరిపోతున్నాయి. కాంగ్రెస్ పాలనలో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక వరి పంటకు నీళ్లు అందడం లేదని నీటి పారుదల శాఖ మంత్రి నియోజకవర్గంలో అన్నదాతలు నిరసనకు దిగారు. ఎండిపోతున్న వరి పొలాల్లో రైతులు నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు.హుజుర్నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రాష్ట్ర కేబినెట్లో నీటి పారుదల శాఖ మంత్రిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలంలోని కల్మలపల్లి గ్రామానికి చెందిన రైతులు ఆందోళనకు దిగారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద ఆయకట్టులో నీటి కొరత ఉందని రైతులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్కు క్రాప్ హాలిడే ప్రకటించడంతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కొందరు రైతులు బోర్లపై ఆధారపడి వరిసాగు చేపట్టారు. కానీ బోర్లు కూడా ఎండిపోవడంతో.. వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది. కనీసం సాగర్ లెఫ్ట్ కెనాల్ నుంచైనా నీరు విడుదల చేస్తే పంటలు బతికే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడ, నాగార్జున సాగర్, హుజూర్నగర్, కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్లలోని పంటలను కాపాడేందుకు సాగర్ ఎడమ కాల్వకు తక్షణమే నీటిని విడుదల చేయాలని రైతులు ప్రభుత్వాన్ని, నీటిపారుదల శాఖ మంత్రిని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతు ఆత్మహత్యలు తప్పవని, నీటి పారుదల శాఖ మంత్రి చొరవ తీసుకుని సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని ఒప్పించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీకి బంజారా సమాజానికి ప్రత్యేక అనుబంధం ఉంది జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు





పిట్లం సుధీనం న్యూస్: శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు అనంతరం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం ఆయన చూపిన మార్గం సదా అనుసరణీయమని, సేవాలాల్ మహారాజ్ బోధనలను సమాజంలోకి తీసుకెళ్లడంతో పాటు మనవంతుగా వాటిని పాటించడానికి కృషి చేద్దాం అని అన్నారు. బంజారాల జీవితాల్లో వెలుగులు నింపి మనిషిగా పుట్టి మహర్షిగా మారి నేడు అదే జాతి జనుల ద్వారా దైవత్వాన్ని పొంది పూజింపబడుతున్న ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి బంజారా సమాజానికి ప్రత్యేక అనుబంధం ఉందని మీ ఆశీస్సులతో జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమేగాక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్రం మొత్తంలో ట్రైబల్ హాస్టల్ లేని ఏకైక నియోజకవర్గం జుక్కల్ అని దీనికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు.ఇకపై అలాంటి పరిస్థితులు ఉండవని బంజారాలను తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మహిళలతో కలిసి బంజారా సాంప్రదాయ నృత్యంతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాలను పంపిణీ



పిట్లం సుధీనం న్యూస్ ఫిబ్రవరి 19 పిట్లం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం పిట్లం మండల విద్యా శాఖ అధికారి దేవి సింగ్ చేతుల మీదుగా వివిధ పాఠశాలల కు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ...పిల్లలకు విద్యతోపాటు సృజనాత్మకతతో కూడిన కథలు,వివిధ ఉద్యమ నాయకుల జీవిత గాధలు చదివి పిల్లలు తమ జీవితంలో ఎదగాలని ప్రభుత్వం ఈ పుస్తకాలను పంపిణీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విట్టల్,శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయులు రవి కుమార్,జ్యోతి,సిఆర్పిలు హైమద్ పాషా,గోపాల్ ఠాకూర్,విట్టవ్వ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధిష్టానం నాకే టికెట్ ఇస్తుంది ఎమ్మెల్యే గా పోటీ చేసి గెలిచి ఆలూరు నియోజకవర్గంలో రూపురేఖలు మారుస్తా ఎల్లార్తి బోయ మల్లికార్జున.

**వైసిపిని ఓడించే సత్తా నాకు ఉంది, వైసిపి పై గెలుస్తా**

**చంద్రబాబు టికెట్ ఇస్తే గెలిచి బహుమతి ఇస్తా**







ఆలూరు ఫిబ్రవరి 20 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ నుండి భారీగా టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులతో బాణాసంచా పేలుస్తూ మేళ తాళాలతోఆలూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాలు వేసి బళ్లారి చౌరస్తా మీదుగా తిరిగి ఇబ్రహీం ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు బోయ మల్లికార్జున. ర్యాలీని ఉద్దేశించి బోయ మల్లికార్జున మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా నాకే టికెట్ కేటాయిస్తానని టిడిపి జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కావున నేను పోటీ చేస్తానని టీడీపీ సీనియర్ నాయకుడు ప్రజాసేవకుడు బోయ మల్లికార్జున తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం రోజు ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా టీడీపీ నాయకుడిగా ఉన్నానని,అలాగే 2013లో టీడీపీ తరఫున ఎల్లార్తి సర్పంచ్ గా గెలిచానని,2020లో హొలగుంద జడ్పీటీసీగా పోటీచేశానని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవ చేస్తూ ప్రజాసేవకునిగా పేరు సంపాదించుకున్నానని అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే టికెట్ వాల్మీకులకు కేటాయించటానికి నిర్ణయించిందని,అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ని,మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ని,సోమిశెట్టి వెంకటేశ్వర్లు ని,జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బిటి నాయుడుని కలిసి మాట్లాడటం జరిగిందని,అవకాశం ఇస్తే ఎమ్మెల్యే గా పోటీ చేసి,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ని ఓడిస్తానని, వైసీపీని ఓడించే సత్తా తనకే ఉందని తెలిపారు.ఆలూరు నియోజకవర్గ యువ నాయకులు అర్జున్ మాట్లాడుతూ ఎంతో మంది పాలకులు ఆలూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశారని,తాగునీటిని కూడా ఇవ్వకుండా ప్రాంతాన్ని పూర్తిగా నాశనం చేశారని అన్నారు.కావున టీడీపీ రాష్ట్ర అధిష్టానం మాకు టికెట్ కేటాయిస్తోందని నమ్మకం ఉందని కావున టీడీపీ కార్యకర్తలు, అలాగే ప్రజలు ఈప్రాంతం యువకులు మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, మహబూబ్,భీమ, అంజి, చంద్ర, రవికుమార్, కాంత, కృష్ణ, నవీన్, ఖాజా, ప్రతాప్, సురేష్, వెంకట్ ,రాము, ప్రసాద్, వికాస్, నాగరాజు, శ్రీరాములు, ప్రకాష్, వినోద్, కుమార్, బోయ మల్లికార్జునటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి హేయమైన చర్య

**విలేకరిపై దాడి చేసిన వారిని కచ్చితంగా శిక్షించాలి**

**వారిపై కఠిన చర్యలు చేపట్టాలి**

**దుద్దుకూరు రమేష్ నాయుడు**



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో వార్త కవరేజ్ చేస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటో విలేకరిపై కొంతమంది దాడి చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి ఇంచార్జ్ దుద్దుకూరి రమేష్ నాయుడు ఒక ప్రకటనలో ఖండించారు సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అని అది సమంజసం కాదని నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028